Telugu Bhakti Pages
www.telugubhakti.com

**Printer friendly version**

**Join Telugu Bhakti Pages group to get updates/ to participate in Dharmic discussions and to share thrilling religious views and divine experiences.**

**Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/**

# అచ్యుతాష్టకమ్

అచ్యుతం కేశవం రామనారాయణం
కృష్ణదామోదరం వాసుదేవం హరిమ్।
శ్రీధరం మాధవం గోపికావల్లభం
జానకీనాయకం రామచంద్రం భజే ॥

నాశనము లేనివాడు, కేశవుడు, రాముడు, నారాయణుడు,దామోదరుడు, వాసుదేవుడు, హరియు, శ్రీధరుడు, మాధవుడు, గోపికావల్లభుడు, జానకీ నాయకుడైన రామచంద్రుని సేవింతును.

అచ్యుతం కేశవం సత్యభామామాధవం
మాధవం శ్రీధరం రాధికారాధితమ్।
ఇందిరామందిరం చేతసా సుందరం
దేవకీ నందనం నందజం సందధే ॥

శాశ్వతుడు, అందమైన ముంగురులు కలవాడు, సత్యభామాపతి, మాధవుడు, శ్రీధరుడు, రాధికకు ఆరాధ్యుడు, లక్ష్మీ దేవికి నివాసమైనవాడు, వర్ణింపనలవి కాని మనస్సుందరుడు, దేవకీదేవికి ఆనందము కలుగచేయు ఆ శ్రీకృష్ణుని నేను ధ్యానింతును.

విష్ణవే జిష్ణవే శంఖినే చక్రిణే
రుక్మిణీ రాగిణే జానకీ జానయే।
వల్లవీ వల్లభా యార్చితా యాత్మనే
కంసవిధ్వంసినే వంశినే తే నమః ॥

సర్వము వ్యాపించినవాడు, జయశీలుడు, శంఖము, చక్రము కలవాడు, రుక్మిణిని, రామావతారమున సీతాదేవిని అలరించినవాడు, గోపికావల్లభుడై వారిచే పూజలందుకొన్నవాడు, కంసుని సంహరించినవాడు, మురళీనాదము చేయుచు ఆత్మానంద స్వరూపుడై విలసిల్లుచుండు నట్టి ఓ స్వామీ! నీకు నా వందనములు.

కృష్ణ! గోవింద! హే రామ! నారాయణ!
శ్రీపతే! వాసుదేవాజిత శ్రీనిధే!।
అచ్యుతానంత! హేమాధవాధోక్షజ!
ద్వారకానాయక! ద్రౌపదీరక్షక!॥

హే కృష్ణా! గో, భూ రక్షణచేసి గోవిందుడవైతివి. రాముడవైతివి, నారాయణుడవైతివి, లక్ష్మీపతివి, అన్నిటా వసించువాడవు. అపజయము లేనివాడవు. నాశనము లేనివాడవు. ఆద్యంతములులేనివాడవు. మాధవుడవు. ఊర్ధ్వరూపుడవు. ద్వారకానాయకుడవు. ద్రౌపదినిరక్షంచినవాడవు.

రాక్షస క్షోభిత స్సీతయా శోభితో
దండకారణ్యభూ పుణ్యతా కారణమ్ ।
లక్ష్మణే నాన్వితో వానరై సేవితో
ఽగస్త్య సంపూజితో రాఘవః పాతు మామ్ ॥

సీతాలక్ష్మణులతోగూడి దండకారణ్యభూమిని నీపాదస్పర్శచే పావనంచేస్తూ, దుష్ట రాక్షస మర్దనంచేస్తూ, అగస్త్యాది ఋషీశ్వరులచే పూజింపబడుతూ, సీతాపహరణమొనర్చిన రాక్షసులను వానరసేనలతో సంహారము చేసావు. భూభారము తగ్గింప రాముని అవతారము ధరించావు. సీతాసమేతుడవై లోకపాలనం చేసావు. అట్టి రాఘవా నన్నుకాపాడుము.

ధేనికారిష్టకాऽనిష్టకృత్ ద్వేషిణాం
కేశిహా కంసహృద్వంశికా వాదకః ।
పూతనాకోపక స్సూరజా ఖేలనో
బాలగోపాలకః పాతు మాం సర్వదా ॥

కృష్ణావతారమునెత్తావు. బాలగోపాలుడుగా ఉన్నప్పడే పూతనను చంపావు. కాళీయుని చంపి యమునానదిలో ఉపద్రవములేకుండాచేసావు. ధేనుకాసురుని, కేశిని మొదలైన ఎందరో రాక్షసులను చంపావు. మేనమామయైన కంసుని వధించావు. మురళీ నాదముతో సకలప్రాణకోటి హృదయాలను పులకింపచేసి నట్టి ఓ కృష్ణా! నన్ను పాలింపుము.

విద్యు దుద్యోతసత్ ప్రస్ఫురద్వాససం
ప్రావృ డంభోదవత్ ప్రోల్లస ద్విగ్రహం ।
సవ్యయా మాలయా శోభితోరస్థ్సలం
లోహితాంఘ్రి ద్వయం వారిజాక్షం భజే ॥

ఆహా ఏమి అందం నీది! నల్లని మబ్బువలె మెరసిపోవు నీ శరీరము! అందు మెరుపుతీగలామెరిసే బంగారు పట్టుబట్ట! వక్షఃస్థలాన తులసిమాల, అందమైన తామరరేకులవంటి కన్నులు, ఎఱ్ఱని చిగురుటాకులవంటి పాదములు! ఇట్టి జగన్మోహనుని నేను సదా సేవింతును.

కుంచతైః కుంతలైః భ్రాజమానాననం
రమ్యమౌళిం లసత్కుండలం గండయోః ।
హార కేయూరకం కంకణప్రోజ్జ్వలం
కింకిణీమంజులం శ్యామలం తం భజే ॥

నీ రూపము ఎంతచూచినా తనివి తీరటంలేదు. రింగురింగుల ముంగురులతో చూడచక్కనైన ముఖము, శిరమున కుచ్చుముడి, చెక్కిళ్ళపై కాంతులు విరజిమ్మే లోలకులు, మెడలో హారములు, భుజకీర్తులు, ముంజేతి కంకణములు, మొలకు చిరుగంటల మొలత్రాడు. ఓ దివ్యసుందరరూపా! నిన్ను యెల్లప్పడు సేవిస్తాను.

అచ్యుతస్యాష్టకం యః పఠే దిష్టకం
ప్రేమతః ప్రత్యహం పూరుష స్సస్పృహం ।
వృత్తత స్సుందరం వేద్య విశ్వంభరం
తస్య వస్యో హరి ర్జాయతే సత్వరమ్ ॥

స్రగ్విణీ వృత్తములతో ఉత్తమ వర్తనములతో అతి సుందరమైనది, విశ్వంభరుని తత్త్వము కలది, కోరిన కోరికలు తీర్చునదైన ఈ అచ్యుతాష్టకము ఏ పురుషుడు ఇష్టముగా పఠించునో వానికి వెంటనే హరివశమగును.

ఇతి శ్రీ శంకరాచార్య రచిత అచ్యుతాష్టకం సంపూర్ణమ్ ।